పెద్దయింటిపిల్ల

శ్రీమతి దేవులపల్లి జగదాంబగారు

౧

బేణీమాధవసింహు గౌరీపూర్ గ్రామములో ఒకయినాందారు ఆయనకు శ్రీకంఠుడు, బిహారీలాల్ అను యిద్దరుకుమారులు శ్రీకంఠుడు యేలాగో శ్రమపడి బి ఏ డిగ్రీసంపాదించెను ఈ చదువుక్రింద భూములు చాలామట్టుకు ఋణములపాలాయెను రెండవవాడు సామాన్యముగా చదువుకొని తండ్రికి సహాయముగా వుంటూవుండెను పెద్దకుమారుడు ఇలహాబాదుకోర్టులో యేభైరూపాయిలజీతముపై గుమస్తాగా పనిచేయుచుండెను. ప్రతిఆదివారం శలవులకు తమవూరువచ్చి పట్నములోనిభోగట్టాలు చెప్పుతూవుండేవాడు. అందువల్ల గ్రామములోని చిన్నపెద్దలందరూ వస్తూయుండేవారు ఈయన "రామలీల" ఐగైరావుత్సవములు చేస్తూయుండేవాడు కుటుంబములలో కలహములుకూడదని, అందరూకలశివుండవలెనని యీయన వుపన్యాసములు యిస్తూయుండేవాడు ఈతనిభార్యపేరు అనంది ఆమెతల్లిదండ్రులు చాలభాగ్యవంతులు ఆమెకు యేడుగురు అక్కచెల్లెండ్రు. ఆమెతండ్రి మొదటిముగ్గురకు ముప్పైవేలకుమీదుగా ఖర్చుచేసి కట్నములిచ్చి సంబంధములుచేసి చాలాఅప్పులపాలాయెను ఆకారణమున ఆనందికి సామాన్యసంబంధము, శ్రీకంఠుని మర్యాద, సుశీలతకు సంతోషించి చేసివైచెను క్రొత్తగాఅత్తవారింటికి వచ్చినప్పటికి ఆమె పుట్టినింటిగొప్పతనము మరిచిపోయి సామాన్యగృహస్థునిపిల్లవలె మసలుచుండెను శ్రీకంఠుడు తాను ఇలహాబాదులో పనిచేస్తూ భార్యను స్వగృహమందు విడచిపెట్టెను.

౨

ఒకనాడు ఆమెమరది బిహారీలాల్ రెండుపక్షులను వేటాడితెచ్చి వాటినిబాగావండమనిచెప్పెను. ఆనంది యింట్లోచూడగా నేతిపాత్రలో రమారమిపావుకంటె తక్కువగా నేయియుండెను ఆనెయ్యియావత్తూపోశి ఆమె కూరవండివేసెను బిహారీలాల్ మధ్యాహ్నము భోజనమునకువచ్చెను. ఆమె పప్పుకూర వడ్డించెను. ఆయన పప్పుకలుపుకొని నేతికొరకుఅడిగెను ఆమె యింటిలో నేయిలేదనెను.

బి—మొన్ననే పావునెయ్యి తెచ్చితినిగదా?

ఆ—ఈరోజు కూరతో సరిపోయినది

బి—తమపుట్టింటిపద్ద యీనేతి దర్జాచూపించండి

స్త్రీకి—తనపుట్టినింటిసంగతి చెప్పగానే యెటువంటి శాంతాత్మురాలికైన కోపమువచ్చును.. అంతటితో ఆనంది పెద్దపులివలె ఉగ్రముగా "యేనుగచచ్చినానెయ్యి బ్రతికినానెయ్యి, మావాళ్లయింట్లో యీపాటినెయ్యి రోజూ నౌఖర్లు తీసుకుపోతారు"అనెను

పైజబాబు బిహారీలాల్ వళ్లుమండచేసినట. ఈయన తనభార్యపై యేమాత్రము కోపమువచ్చినా చెయ్యికలుగుజేసుకొంటాడు ఆరీతిగా తనప్రక్కనువున్న పావుకోడు వదినగారిపై విసరెను. ఆమెచేతితో ఆచుకొనగా చిటికెనవ్రేలుకు గట్టిగా దెబ్బతగిలెను అంతట యేడుస్తూ ఆమెతనగదిలోనికి వెళ్ళిపోయెను. తనభర్త వూళ్లోలేనందున తనపైయిట్టిదౌర్జన్యము జరిగినదికదా అనివలపోయుచుండెను

౩

గురువారమునాడు పైసంగతిజరిగెను శనివారముగదా భర్తవచ్చునని యెదురుచూచుచుండెను. రెండురోజులు ఆహారపానాదులు విడిచిపెట్టెను మామూలుగా శ్రీకంఠుడు శనివారముసాయంకాలము యింటికి వచ్చెను. వీధిలో అరుగుపై ఆయనకూర్చుండేసరికి నలుగురు పోగై పట్నములోని ముచ్చటలు దేశములో రాజ

కీయ పరిస్థితులు మొదలగునవి ప్రశ్నించుచుతూ రాత్రి 8-ఘంటలు గడచిపోయెను. చివరకు వారినందరిని పంపి వేసి భోజనమునకులేచెను భోజనములసమయములో అన్నదమ్ములు యీవిధముగా సంభాషించుకొనిరి.

బిహారీలాల్ —అన్నయ్యా! వదినగారితో కొంచము నోరుసవరించుకొని మాట్లాడమని శలవియ్యండి నోటికివచ్చినట్లుమాట్లాడవద్దనండి. లేనియడల ఒకరోజు చిక్కుసంభవిస్తుంది

ఆమాటపై బేనీమాధవసింహు అందుకొని "ఆడవాళ్లుభయభక్తులులేకుండా మగవాడితో సమముగా నోరుకలుగచేసుకొనుట మర్యాదగా" దనెను అంతట శ్రీకంఠుడు జరిగినసంగతి యేమిటోచెప్పమనెను

బిహారీలాల్ —ఏమిలేదు. ఎందుకో తనంతట తానే పుట్టినింటి భాగ్యము చూచుకొని మమ్ములను గుడ్డిగవ్వకంటె చులకనగా చూచుచున్నది

భోజనములు అయినవెనుక శ్రీకంఠుడు తనగదిలోనికిపోయెను ఆనంది కోపముతో మాటలాడక చూచుచుండెను శ్రీకంఠుడుకూడ కోపముతోనుండెను

ఆనంది —మనస్సు సంతోషముగాఉన్నదా!

శ్రీకంఠుడు —చాలా సంతోషముగాఉన్నదిగాని నీవేమిటి యీ యింట్లో వుపద్రవములుచేస్తూయున్నావు?

అంతటితో ఆనంది మిక్కిలికోపముతో, "ఎవరైతే తమతో యీ అగ్గిముట్టించేరో, వారు నాముందరకువస్తే తగినబుద్ధి చెప్పుదును" అనెను

శ్రీకంఠుడు —ఎందుకు అంత గరమ్అయిపోతావు? సంగతేదో ముందుచెప్పు

ఆనంది —ఏమనిచెప్పను! యిదిఅంతా నాదురదృష్టము లేనియడల మూర్ఖుడు, బంట్రోతుపనికికూడా తగనిగుంటడు నన్ను పావుకోడుతో కొట్టుటా!

శ్రీకంఠుడు —జరిగిన సంగతి పూర్తిగాచెప్పు మధ్యమాటలుచేసితే నాకేమీ బోధపడలేదు.

ఆనంది —మొన్నను తమముద్దుతమ్ముడు నన్ను మాంసము వండమనిశలవిచ్చెను. కుండలోపావుకంటె అధికముగా నెయ్యిలేదు అదివేశి నేనుకూరవండితిని పంతులుగారు భోజనమునకు దయచేసి పప్పులో నేయి అడిగెను ఇంట్లోలేదని చెప్పితిని దానితో నాపుట్టినింటి మంచిచెడ్డలుయెంచెను నేను సహించలేకపోతిని మావాళ్లయింటిలో నౌఖర్లు చాకర్లు యీపాటినెయ్యి రోజూపట్టుకు పోతారుఅంటిని. అంతటితో ఆయనకు దురాగ్రహమువచ్చి తనప్రక్కనవున్న పావుకోడు నాపై విసరెను పుణ్యముబాగుండబట్టి చేతితో అడ్డుకుంటె వేలువిరగడముతో కుదిరినది లేనియడల తలపగులవలసినదే"- అని పెనిమిటివడిలో తలపెట్టియేడ్వసాగెను

శ్రీకంఠుడు —వాడికి యింతసాహసమా?-ఆనంది ముఖముచూచి ఆయనమనస్సు కరిగిపోయెను. విచారముచే రాత్రిసరిగా నిద్రపట్టలేదు ప్రాతఃకాలమ న నేలేచి తండ్రివద్దకువెళ్లి "నాన్నగారు! ఇకను యీయింట్లో కలసివుండడము కుదరదు" అనెను

ఇట్టినిష్ఠురములుకూడదని శ్రీకంఠుడు అనేకసారులు తనస్నేహితులను మందలించేవాడు. కాని కాలవశమున తననోటితో పలుకవలసివచ్చినది ఇతరులకు నీతులు తెలుపుట బహుసులభువు

బేనీమాధవు —ఎందుచేత?

శ్రీకంఠుడు —నాకుకూడ ప్రతిష్టమర్యాదలు కావలెను తమయింటిలో అన్యాయము ధూర్తతనము హెచ్చుగానున్నది పెద్దవాడినగు నన్ను మర్యాదగాచూచుటకుబదులుగా నానెత్తియెక్కుచున్నాడు. నేను పైవూరిలో నౌఖరీచేస్తూయున్నాను. నేను యింటలేనప్పుడు నాభార్యపై పావుకోళ్లుచెప్పులు యెగురుతాయి ఒకవేళ ఆమెవల్ల తప్పున్నయడల నేవచ్చేవరకువోర్చి నాతోచెప్పవలెను కాని యింట్లోధూర్తతనము ఆమెపైచేయుటకన్న నాకు అపకారము వేరులేదు. ఇదిమనస్ఫూర్తిగా సంహించలేను.

బేనీమాధవసింహు యేమియూమాటాడలేక వూరుకొనెను. శ్రీకంఠుడు తనతండ్రిగారిని చాలాగౌరవిస్తూయుండేవాడు కుమారుని యీనిష్ఠురోక్తులుచూచి తండ్రి కొంతతడవువూరుకొని చివరకు "నాయనా!

నీవు చాలాబుద్ధిమంతుడవు అయి యిట్టిపలుకులు పలుకకూడదు. ఆడవాళ్ళు యీలాగే కుటుంబములు విడదీస్తారు వాళ్ళను తలయెక్కించుకొనగూడదు" అనెను

శ్రీకంఠుడు —ఈపాటు నాకూ తెలుసును మూర్ఖుడను గాను తమకు స్వయముగా తెలుసును నేను యెన్నికుటుంబముల కలహములువిడదీశి రాజీపర్చేవాడనో! గాని యే స్త్రీమానమర్యాదలకు, సర్వసాక్షీయగు ఈశ్వరునియెదుట జబాబుదారుడనైయున్నానో అట్టి స్త్రీయెడ యీ అన్యాయము సహించలేను. నామట్టుకు యీపరాభవము తక్కువగాదు. తమ్ముడును తమరు యేమీదండించలేదు

మరి యేజబాబు యివ్వలేదు బేనీమాధవసింహు. "లాల్ బిహారీ నీ తమ్ముడుకాడా! వాడివల్లతప్పువున్న వాడిని రెండుకూకలువెయ్యి"అనెను అంతేగాని—

శ్రీకంఠుడు —లాల్ బిహారిని యికను నాతమ్ముడు గాతలచను.

బేనీమాధవ —భార్యను వెనుకవేసుకొనా!

శ్రీకంఠుడు —చిత్తం! అదికాదండి వాడిక్రూరత మూర్ఖత కారణం తండ్రికొడుకులు కొంతసేపు వూరుకొనిరి. తండ్రిగారు యేలాగునైనా కుమారుని శాంతిపర్చవలెనని చూచుచుండిరి గాని చిన్నకొడుకువలన తప్పనిమాత్రము అనరు చివరకు ఆలోచించి "నాయనా! నీకు యేలాగుయిష్టమో ఆలాగుచేయుము"అనెను. అనుభవములేనికారణమున గ్రాడ్యుయేట్ అయిననూ శ్రీకంఠుడు యీసంగతిలో తనుయెట్లువర్తించడమో తెలుసుకొనుట కష్టముగాఉండెను తండ్రియేవుద్దేశముతో యిట్లుపలికెనో తెలుసుకొనలేకపోయెను. "లాల్ బిహారీతో కలశి యీయింట్లో నేను వుండలేను"అనెను

బేనీమాధవుడు —అబ్బాయీ! బుద్ధిమంతులు మూర్ఖులచర్యలపై పట్టుదలచూపరు

శ్రీకంఠుడు —అయివుండవచ్చును ప్రస్తుతహంశములో నామనస్సు యేమియుసహించలేకయున్నది ఈ యింట్లోవాడైనాయుండవలెను లేదా నేనైనావుండవలెను మీకు వానియందు అధికానురాగమువున్న యడల నాకు శలవుదయచేయుడు నా సంసారముపట్టుకొని యెచ్చటికోలేచిపోతాను నాసంసారము నేను జరుపుకోగలను నాయందుప్రేమవున్నదా వాడినివెంటనే వేరొకచోటికి పంపివేయుడు రెండింటిలో యేదో వకటి ఒరిగితీరవలెను

తండ్రిగారికి అన్నగారికి జరుగుచున్నసంభాషణ బీహారీలాల్ తలుపుచాటునుండివినుచుండెను. ఈయనకుకూడా అన్నగారంటే చాలాగౌరవముగావుండేది ఆయనయెదురుగా మంచముపై కూర్చొనుట గాని, హుక్కాత్రాగుటగాని, తాంబూలమువేసుకొనుటగాని జరిగించేవాడు కాడు తమ్మునియందు అన్నగారికికూడా అధికానురాగమువుండేది. తాను ఇలహాబాదునుండి వచ్చేటప్పుడల్లా మంచిబట్టలు, బనియన్లు, ఆటవస్తువులు తెచ్చేవాడు. నాగపంచమినాడు జరిగినకుస్తీలలో తమ్ముడుగెలిచెనని సంతోషించి మెడలో "మహాబీర్"పతకము వేయించి అయిదురూపాయిలు డబ్బులు బీదలకుపంచిపెట్టించెను. అట్టిఅన్నగారినోట పైపలుకులువిని యీతనిహృదయమున క్షోభ మొదలుపెట్టెను గాని అన్నగారు వూరునుండివచ్చినతర్వాత కథయింతముదురుతుందనితలంచలేదు. అన్నగారు తనపట్ల అన్యాయముచేయుచున్నారని అనుకొనెను తనను ఏకాంతమునబిలచి చీవాట్లుపెట్టినను ఇంత విచారమువుండదు కాని అన్నగారు తనువున్నచోట వుండనని చెప్పుట ఘోరపరాభవముగా తలంచెను అచ్చటనుండి వదినగారిగదివద్దకువెళ్లి 'వదినా! మాఅన్నగారు యీ యింట్లో నేనుండిన తనుయిచ్చటనుండనని ఖచితముగా మాతండ్రిగారితో చెప్పిరి ఇకను నాపాడుమొఖము చూడనని ఒట్టుపెట్టుకొన్నారు నేనుకూడా ఈ పాపపుముఖము చూపుటకు యిష్టపడను. నేను వెళ్లిపోవుచున్నాను నా అపరాధములు క్షమించి నన్ను మన్నింపుడు' అని వెక్కివెక్కియేడువసాగెను.

౪

ఆనందిని లాల్ బిహారీ పై ప్రకారంవేడుచుండగా శ్రీకంఠుడు వీధిలోనుండి యింటిలోనికిపోవుచూ తమ్ముని వైపు చూడకుండా ముఖము త్రిప్పుకొనెను ఆనంది మొదట లాలావిషయమై పెనిమిటితో చెప్పినప్పటికీ వానిపశ్చాత్తాపముచూచి జాలినొందెను ఆమెయు చాలాపశ్చాత్తాపపడెను ఇంతవరకూ కథమించునని తలంచలేదు ఒకవేళ పెనిమిటి యీకోపముపై తన్ను ఇలహాబాదు తీసుకొని పోవునేమో, అత్తవారియిల్లువిడచి పైస్థలములో యేలాగువుండుటయని భయపడెను. వీరిద్దరి కన్నీళ్లతో వారిహృదయములు కడిగివేయబడెను మనస్సును శుభ్రపరుచుటకు కన్నీటికంటె మందులేదు

ఆనంది —లాల్ బిహారీ పైననిల్చుని యేడ్చుచున్నాడండీ!

శ్రీకంఠుడు —నేనేమి చేసేది?

ఆనంది —లోపలికి పిలవండి, చాలాసిగ్గుపడుచున్నాడు.

శ్రీకంఠుడు —నేపిలువను

ఆనంది —తరువాత చాలావిచారిస్తారు సుమండీ. మనస్సున చాలాకలతనొందుచున్నాడు ఈపాటుగా ఎటుపోయినా మరిదొరకడు

శ్రీకంఠుడు లేవలేదు. చూస్తూవూరకొనెను లాల్ బిహారీ తిరిగి వదినగారితో "వదినా! అన్నగారికి నానమస్కారములు చెప్పుడు. వారు నా పాపపుముఖము చూచుటకుయిష్టపడరు. నాముఖముచూపుటకు నాకు సాహసముచాలకున్నది నేనెళ్లిపోవుచున్నాను" అని శీఘ్రముగా వీధిలోనికి అడుగులువేయమొదలిడెను అంతట సమయమునుమించినదని, ఆనంది తనగదిలోనుండి వడిగాబయటికివచ్చి లాలా చేయిపట్టుకొనెను. కన్నీళ్లతో లాలా "నన్ను పోనిమ్మ"నివేడుకొనెను.

ఆనంది —ఎక్కడికి పోతావు?

లాలా —నాముఖము యెవరికీకనపడనిస్థలమునకు

ఆనంది:—నిన్ను విడచిపెట్టను

లాలా.—నేను మీతోకలసియుండుటకు యోగ్యుడనుకాను

ఆనంది'—నీవునాబిడ్డవంటివాడవు. మరిముందు అడుగుపెట్టవద్దు.

లాలా —మాఅన్నగారిమనస్సు నాయందు దయతలచేవరకూ యీయింట్లో నేనువుండను.

ఆనంది —ఈశ్వరసాక్షిగా చెప్పుచున్నాను నీయందునాకు అణువంతయు కోపములేదు.

ఈసంగతి అంతయుచూచి శ్రీకంఠుని హృదయము కరగెను వెంటనే గదిలోనుండి పైకివచ్చి లాలాను కౌగలించుకొనెను ఇద్దరు సోదరులు వెక్కివెక్కియేడ్చిరి లాలా"అన్నయ్యా! మీరు నాముఖముచూడనన్నారు. ఇంతకంటెనాకు చావుమేలు. అట్టిచావునుండి రక్షించినది శ్రీమావదినగారు ఆమెరుణము యీజన్మలో తీర్చలేను నాకు మళ్లీ మీసోదరప్రేమకు దారిచూపినది బుద్ధివచ్చినది ఇట్టిపని యెప్పుడూచేయను. నాకు ఇట్టిశిక్ష యెప్పుడూచేయకండి"అనెను.

శ్రీకంఠుడు —లాలా! గతించినది మరిచిపొమ్ము దైవానుగ్రహమువల్ల అట్టిఅవసరము రాకుండ ముందు జాగ్రతగనుండుము.

బేనీమాధవసింహు వీధిలోనుండి యింట్లోకివచ్చేసరికి అన్నదమ్ములిద్దరు ప్రేమాలింగనములుచూచి, పరమానంద భరితుడై "పెద్దయింటిపిల్ల అంటే యిదీ. చెడిపోయినకార్యము తిరిగి సమకూర్చినది"అనెను. ఊరంతా ఈసంగతి తెలిసి ఆనందిని బహువిధముల పొగడిరి. "పెద్దింటిపిల్ల" యిలాగువుండాలి అని అనుకొనిరి.

(అనువాదము.)